క్లుప్తంగా

వైఎస్సార్ సీపీని గెలిపించాలని పూజలు



గర్భగుడిలో పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే తలే భద్రయ్య, తదితరులు

రేగిడి: మండలంలోని అప్పాపురం గ్రామంలో బిల్లాడమ్మ ఆలయంలో వైఎస్సార్ సీపీ నేత, మాజీ ఎమ్మెల్యే తలే భద్రయ్య మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. అక్కడ జరిగిన ఆలయ వార్షికోత్సవానికి హాజరైన ఆయన రానున్న ఎన్నికల్లోనూ మళ్లీ వైఎస్సార్ సీపీనే గెలిపించాలని అమ్మవారికి అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ప్రజలు కూడా ఈ ఐదేళ్లు అండగా నిలిచిన సీఎం జగనన్నకు అండగా నిలవాలని, ఆయనను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కరణం నిర్మల తదితరులు పాల్గొన్నారు.

బీప్ సౌండ్ వస్తేనే ఓటు పడినట్లు..



మునకలవలసలో ఈవీఎం ద్వారా ఓటు వేయడంపై అవగాహన కల్పిస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు

రేగిడి: మండలంలోని పారంపేట, కాగితాపల్లి, మునకలవలస గ్రామాల్లో ఈవీఎం ద్వారా ఓటు వేయడంపై వైఎస్సార్ సీపీ నాయకులు మంగళవారం అవగాహన కల్పించారు. ఈ నెల 13వ తేదీన జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి, రాజాం నియోజకవర్గం ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న డాక్టర్ తలే రాజేష్‌ను, ఎంపీగా బరిలో ఉన్న బెల్లాన చంద్రశేఖర్‌లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈవీఎంలో క్రమసంఖ్య 3 ఎదురుగా ఫ్యాన్ గుర్తు ఉంటుందని, అక్కడి బ్లూ బటన్ నొక్కి, బీప్ సౌండ్ వచ్చేంత వరకు చూడాలని వివరించారు. బీప్ సౌండ్ వస్తేనే మీ ఓటు పోలైనట్లు అన్న విషయం గుర్తుంచుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ టంకాల అచ్చెన్నాయుడు, పార్టీ మండల అధ్యక్షుడు వావిలపల్లి జగన్‌మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయానికి పుస్తకాలు అందజేత



గ్రంథాలయానికి పుస్తకాలు అందజేస్తున్న దృశ్యం

రాజాం సిటీ: మండలంలోని కంచరాం ప్రజా గ్రంథాలయానికి ధీర ఫౌండేషన్ ఆధ్వర్యంలో పోటీ పరీక్షల పుస్తకాలు సమకూర్చారు. వీటిని పట్టణానికి చెందిన డోల వాసుదేవరావు, ఎ.బాలమురళిలు గ్రంథాలయ నిర్వాహకులు పొదిలాపు శ్రీనివాసరావుకు మంగళవారం అందజేశారు. గ్రంథాలయం వద్ద ఉన్న పుస్తకాలను నిరుద్యోగులు, పాఠకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మౌలిక సదుపాయాలు కల్పించాలి



బీఎల్‌వోలకు సూచనలిస్తున్న ఎంపీడీవో శ్రీనివాసరావు

రాజాం సిటీ: పోలింగ్ కేంద్రాల వద్ద మౌలిక సదుపాయాలు కల్పించాలని బీఎల్‌వోలకు ఎంపీడీవో వి.శ్రీనివాసరావు సూచించారు. మండలంలోని గురవాం గ్రామ పోలింగ్ కేంద్రాన్ని మంగళవారం పరిశీలించిన ఆయన అక్కడి సదుపాయాలపై ఆరాతీశారు. ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రానికి వస్తున్న ఓటర్లకు ఇబ్బందులు లేకుండా కనీస వసతులు ఉండేలా చూడాలన్నారు. తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు, దివ్యాంగ ఓటర్ల కోసం ర్యాంప్ ఉండేలా చూడాలన్నారు.

అల్లూరి సీతారామరాజు వర్ధంతి



అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పిస్తున్న సమరసతా ఫౌండేషన్ సభ్యులు, తదితరులు

బొబ్బిలి: మండలంలోని రాజచెరువువలస గ్రామంలో అల్లూరి సీతారామరాజు వర్ధంతి మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సమరసతా ఫౌండేషన్ డివిజన్ ధర్మ ప్రచారక్ ధూపం వాసు, మండల రామారావు, రాయల పాపారావు, హనమంతు లక్ష్మణ, బాలవికాస కేంద్రం చిన్నారులు కలిసి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. అనంతరం మన్నెంవీరుడు అల్లూరి దేశ స్వాతంత్ర్యోద్యమంలో పోషించిన పాత్రను వక్తలు కొనియాడారు.

ఆటోవాలాకు ఆర్థిక భరోసా



రామభద్రపురంలోని ఆటోస్టాండ్ వద్ద తమ ఆటోల వద్ద డ్రైవర్లు(ఫైల్)

- ఆటోడ్రైవర్లకు అండగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం
- వాహన మిత్ర పథకం విస్తృతం చేసి, కొనసాగింపునకు హామీ
- ఏటా రూ.10 వేల ఆర్థికసాయం సహా రూ.10 లక్షల ప్రమాద బీమా
- రవాణా వాహనాల కొనుగోలుకు రూ.3 లక్షల వడ్డీ రాయితీ
- లారీ, టిప్పర్ డ్రైవర్లకు సైతం పథకం వర్తింపజేస్తుండడంతో హర్షం

రామభద్రపురం: మూడు చక్రాల బండిని పొద్దస్తమానం తిప్పినా మూడు పూటలా తినలేని పరిస్థితి ఆటోడ్రైవర్లది. వెక్కిరిస్తున్న నిరుద్యోగాన్ని అధిగమించి, అప్పోసప్పో చేసి మరీ ఆటోలు కొనుగోలు చేసి కుటుంబాన్ని పోషించుకోవాలని చూస్తున్నా వారి కష్టం కూడు పెట్టడం లేదు. ఫైనాన్స్ మీద ఆటోలు తీసుకున్నామని, కనీసం డీజిల్‌కు సరిపడా డబ్బులు కూడా రావడం లేదని, ఇలా అయితే కిస్తీలు కట్టేదెలా అని వారంతా వాపోయారు. ఇదంతా 2014 నుంచి 2019 వరకు వారి దుస్థితి. అప్పట్లో వారి బాధలను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్ష నేత హోదాలో చేసిన పాదయాత్ర ద్వారా తెలుసుకుని, వారి సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారు. ఇచ్చిన మాటకు కట్టుబడిన ఆయన 2019లో వైఎస్సార్ సీపీ అధికారంలోకి రాగానే ప్రతీ ఆటోడ్రైవర్‌కు ఏడాదికి రూ.10 వేల చొప్పున ఐదేళ్ల పాటు రూ.50 వేల ఆర్థికసాయం అందించి, వారికి అండగా నిలిచారు. ఇదే పథకాన్ని ఆటోడ్రైవర్లతో పాటు ఎండీయూ, టిప్పర్, లారీ డ్రైవర్లకు కూడా వర్తింపజేసి, ఆర్థికంగా ఆదుకుంటామని ఇప్పుడు 2024 మేనిఫెస్టోలో సీఎం జగన్ పొందుపరిచారు. అంతేకాకుండా వాహన డ్రైవరు ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబ సభ్యులకు రూ.10 లక్షల బీమా వర్తింపజేసి, ఆదుకోనున్నారు. అలాగే రవాణా వాహనాల కొనుగోలుకు బ్యాంకు నుంచి రుణాలు తీసుకునే డ్రైవర్లకు రూ.3 లక్షల వరకు వడ్డీ రాయితీ అందించనున్నారు. ఈ నేపథ్యంలో డ్రైవర్లంతా ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

అడగకుండానే వరాలు..

ఆటో, ఎండీయూ, లారీ, టిప్పర్ డ్రైవర్లకు సీఎం జగన్ అడగకుండానే వారికి వరాలిస్తున్నారు. ప్రస్తుతం పెరుగుతున్న డీజిలు, పెట్రోలు ధరలతో సగటు ఆటో కార్మికుడికి రోజంతా కష్టపడితే గానీ రూ.150 నుంచి రూ.200 మిగలని పరిస్థితి. ఇదిలా ఉంటే ఏటా ఇన్సూరెన్స్, ఫిట్‌నెస్, ఇతర సర్టిఫికెట్ల కోసం దాదాపు రూ.13 వేలు దాకా ఖర్చు అవుతోంది. మరోవైపు తనిఖీల పేరిట పోలీసులు, రవాణా శాఖ అధికారులు వేలాది రూపాయల జరిమానా విధించడం, వాహనాల కొనుగోలుకు తీసుకున్న రుణాలకు సంబంధించి, నెలవారీ కిస్తీలు కట్టుకోలేక ఆటోకార్మికుల బతుకులు దినదినగండంగా మారిపోయాయి. ఇలాంటి పరిస్థితుల్లోని ఆటోవాలాలకు ఈ ఐదేళ్లు ఇచ్చిన రూ.50 వేల ఆర్థికసాయంతో పాటు ప్రమాద బీమా, వాహనాల కొనుగోలుకు వడ్డీ రాయితీ ఇస్తామని జగనన్న 2024 మేనిఫెస్టో ద్వారా చెబుతుండడంతో వారంతా ఆయన(జగనన్న) రుణం ఎలా తీర్చుకోవాలని అంటున్నారు. రానున్న ఎన్నికల్లోనూ ఆయనకే తామంతా ఓటు వేసి, ఆయనకు అండగా నిలుస్తామంటున్నారు.

గతంలో ఇచ్చిన హామీ నెరవేర్చారు..



ఇప్పటివరకు ఎన్నో ప్రభుత్వాలు చూశాం.. ఆటోడ్రైవర్లను గుర్తించిన నాయకుడు ఒక్కరూ లేరు. ఎన్నికల ముందు పాదయాత్రలో మా సమస్యలు గుర్తించి, అధికారంలోకి రాగానే ఆటోడ్రైవర్లను ఆదుకుంటానని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం సీఎం జగన్ మాకు ఏడాదికి రూ.10 వేల చొప్పున రూ.50 వేలు అందించి అండగా నిలిచారు. ఇదే హామీని మరో ఐదేళ్లు కూడా కొనసాగిస్తామనడం చాలా ఆనందంగా ఉంది. మా కుటుంబమంతా ఆయనకు రుణపడి ఉంటాం.

– కేతిరెడ్డి రామారావు, ఆటోడ్రైవరు, నాయుడువలస.

కొంతవరకు కష్టాలు గట్టెక్కాయి..



ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఉన్నత చదువులు చదవలేకపోయాను. బతుకు తెరువు కోసం ఆటోకార్మికుడిగా మారాను. సీఎం జగన్ వాహన మిత్ర పథకం కింద ఏటా అందించిన రూ.10 వేలు మాకు ఎంతగానో ఉపయోగపడ్డాయి. ఈ డబ్బులతో కొంతవరకు కష్టాలు గట్టెక్కాయి. రానున్న ఐదేళ్లలోనూ ఈ పథకం మరింత విస్తృతం చేసి, అమలు చేస్తామనడం సంతోషంగా ఉంది.

– గొర్లి రామినాయుడు, ఆటోడ్రైవర్, రామభద్రపురం.

మాకోసం ఆలోచన చేసే నాయకుడు..



మాలాంటి ఆటోడ్రైవర్ల బాగు కోసం ఆలోచన చేసే గొప్ప నాయకుడు సీఎం జగన్. ఆయన అమలు చేసిన వాహన మిత్ర పథకం ద్వారా ఏడాదికి రూ.10 వేలు చొప్పున ఐదేళ్లకు అందిన రూ.50 వేలతో ప్రతీ ఆటోడ్రైవరుకు ఇదివరకు ఉన్న కష్టాల్లో కొంతవరకు తీరాయి. ఇప్పుడు ఇదే పథకం కొనసాగించడంతో పాటు వచ్చే ఐదేళ్లలో రూ.10 ప్రమాద బీమా, రవాణా వాహన కొనుగోలుకు రూ.3 లక్షల వరకు వడ్డీ రాయితీ హామీలు ఇవ్వడం హర్షనీయం.

– మత్స లక్ష్మణరావు, ఆటోడ్రైవరు, బంకురువలస, బొబ్బిలి మండలం.

వైఎస్సార్ సీపీకి అండగా నిలుద్దాం..

- ఎన్నికల ప్రచారంలో ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు



ప్రచార రథంపై నుంచి మాట్లాడుతున్న ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, పక్కనే ఎమ్మెల్యే శంబంగి

రామభద్రపురం: మనకు ఈ ఐదేళ్లు మంచి చేసిన వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి అండగా నిలుద్దామని, రానున్న ఎన్నికల్లోనూ ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి, మళ్లీ ఇదే ప్రభుత్వానికి పట్టం కట్టాలని ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడులు ప్రజలను కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని జన్నివలస, తారాపురం, కొట్టక్కి, రొంపల్లి, ఆరికతోట మధుర గ్రామం జగన్నాథపురం గ్రామాల్లో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించిన వారికి ఆయా గ్రామాల ప్రజలు ఘనస్వాగతం పలికారు. అనంతరం వారు ఇంటింటికీ వెళ్లి, అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ఈ ఐదేళ్లలో సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అమలు చేసిన పథకాలు, చేసిన అభివృద్ధి పనులను వివరించారు. ఎన్నికల వేళ చంద్రబాబు అమలుసాధ్యం కాని హామీలను ప్రకటిస్తారని, ఆయన హామీలను నమ్మవద్దన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి, మేనిఫెస్టోలో ప్రకటించిన ప్రతీ హామీని నెరవేర్చిన జగనన్నను ఆదరించాలన్నారు. అధికారం కోసం టీడీపీ కూటమి నేతలు చేస్తున్న నీచ రాజకీయాలను ప్రజలంతా గమనిస్తున్నారని, మళ్లీ వైఎస్సార్ సీపీదే అధికార పీఠమని జోష్యం చెప్పారు. ఈ నెల 13వ తేదీన ప్రతిఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటేసి, ఎమ్మెల్యే, ఎంపీలుగా పోటీ చేస్తున్న తమను అత్యధిక మెజార్టీతో ఆశీర్వదించి, గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావు, జెడ్పీటీసీ అప్పికొండ సరస్వతి, పార్టీ మండల అధ్యక్షుడు అప్పికొండ లక్ష్మణనాయుడు, మండల జేసీఎస్ కన్వీనర్ చింతల సింహాచలంనాయుడు, జన్నివలస, కొట్టక్కి, ఆరికతోట సర్పంచ్‌లు సారంగదొర, అను, పుష్పమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పోస్టల్ బ్యాలెట్ పోలింగ్

రాజాం: సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో భాగంగా స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గత మూడు రోజులుగా జరుగుతున్న పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ ప్రశాంతంగా జరుగుతోంది. మంగళవారం మొత్తం 391 మంది తమ ఓటుహక్కు వినియోగించుకున్నారని ఎన్నికల రిటర్నింగ్ అధికారి జోసెఫ్ తెలిపారు.

బొబ్బిలి: స్థానిక పట్టణంలోని ఫెసిలిటేషన్ సెంటర్‌లో పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ ప్రశాంతంగా జరుగుతోంది. మంగళవారం 569 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. నియోజకవర్గంలో మొత్తం 2,339 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఉండగా, ఇప్పటివరకు 2,161 ఓట్లు పోలైనట్లు అధికారులు పేర్కొన్నారు. మంగళవారం జరిగిన పోలింగ్‌ను ఆర్డీవో సాయిశ్రీ, ఏఆర్‌వో సులోచనా రాణిలు పర్యవేక్షించారు.

వలంటీర్ల రాజీనామా



తెర్లాం: రాజీనామా పత్రాలతో గంగన్నపాడు వలంటీర్లు

తెర్లాం: మండలంలోని గంగన్నపాడు గ్రామసచివాలయం పరిధిలో పనిచేస్తున్న వలంటీర్లంతా మంగళవారం రాజీనామా చేశారు. అనంతరం తమ రాజీనామా పత్రాలను సచివాలయ ఉద్యోగులకు అందజేశారు. తామంతా స్వచ్ఛందంగా రాజీనామా చేశామని, రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని వారు తెలిపారు.

రాజాం సిటీ: మండలంలోని ఎం.జె.వలస, శ్యాంపురం గ్రామ సచివాలయాలకు చెందిన 11 మంది వలంటీర్లు రాజీనామా చేశారని ఎంపీడీవో వి.శ్రీనివాసరావు మంగళవారం తెలిపారు.

నూతన కార్యవర్గం ఏర్పాటు



న్యాయవాదుల నూతన కార్యవర్గ సభ్యులు

రాజాం: న్యాయవాదుల నూతన కార్యవర్గం మంగళవారం ఏర్పాటైంది. స్థానిక పట్టణంలో జరిగిన ఎన్నికలో రాజాం న్యాయవాదుల నూతన కార్యవర్గ అధ్యక్షుడిగా కిమిడి రామినాయుడు, ఉపాధ్యక్షుడిగా ఆర్‌ఈసీహెచ్ జయదేవ్, ప్రధాన కార్యదర్శిగా వై.ఈశ్వరరావు, జాయింట్ సెక్రటరీగా ముదిలి శ్రీనివాసరావు, ట్రెజరర్‌గా డబ్బీరు గిరిజాపతి ప్రసాద్, సెక్రటరీగా వంజరాపు జితేందర్‌కుమార్‌లు ఎన్నికైనట్లు ఆ కమిటీ సభ్యులు తెలిపారు.

విజయవంతంగా హోమ్ ఓటింగ్

చీపురుపల్లి: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా 85 ఏళ్లు నిండిన వయో వృద్ధులతో పాటు నిర్దేశిత ప్రత్యేక అవసరాల గల వ్యక్తులకు ఇంటి నుంచే ఓటు హక్కు వినియోగించుకునే సదుపాయాన్ని ఎన్నికల కమిషన్ కల్పించింది. ఈ ప్రక్రియ నియోజకవర్గంలో మంగళవారం విజయవంతంగా జరిగింది. ఎన్నికల అధికారుల సమక్షంలో చీపురుపల్లి మేజర్ పంచాయతీ పరిధి హడ్కోకాలనీలోని ఈశ్వరమ్మ, అగ్రహారంలో మోహనరావు తమ ఓటును ఇంటి వద్దనే వినియోగించుకున్నారు. హోమ్ ఓటింగ్‌కు దరఖాస్తు చేసుకున్న వారి ఇళ్లకు వెళ్లిన పోలింగ్ బృందం వారికి పూర్తి వివరాలు వెల్లడించి బ్యాలెట్‌ను ఇచ్చి ఓటు హక్కును సద్వినియోగం చేసుకునే సదుపాయాన్ని కల్పించింది.

సీఎం జగన్‌తోనే రాష్ట్రం సుభిక్షం



ఎన్నికల ప్రచారంలో ఇంటింటికీ వెళ్లి, ఫ్యాన్ గుర్తుకే ఓటేయాలని అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే శంబంగి

- ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్ సీపీ బొబ్బిలి ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు

బొబ్బిలి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని, ఆయనను మరోసారి ముఖ్యమంత్రిని చేసేందుకు మనమంతా సిద్ధంగా ఉండాలని వైఎస్సార్ సీపీ బొబ్బిలి ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు పిలుపునిచ్చారు. స్థానిక పట్టణంలోని 4, 8వ వార్డుల్లో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆయనకు అక్కడి ప్రజలు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికీ వెళ్లిన ఆయన ఈ ఐదేళ్లలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమం వివరించారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలు, అన్నివర్గాల ప్రజలు బాగుండాలన్నదే సీఎం జగనన్న తపన అని, ఆ దిశగా ఆయన ఐదేళ్ల పాలన కొనసాగిందన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థతో ప్రజల వద్దకే ప్రభుత్వ సేవలు తీసుకురావడంతో పాటు ప్రతీ గ్రామంలో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తూ అభివృద్ధి పనులు చేపట్టారన్నారు. అలాగే వలంటీర్ వ్యవస్థ ద్వారా పింఛన్‌దారుల వద్దకే పింఛన్ అందించారన్నారు. ప్రతీ వర్గంలోని ప్రజలకు లబ్ధి జరిగేలా ఆయన పథకాలు అమలు చేసి, వారి జీవన ప్రమాణాలు మెరుగుపరిచారన్నారు. ప్రజలకు ప్రభుత్వం చేస్తున్న మేలును చూసి ఓర్వలేకనే ప్రతిపక్షాలు, ఎల్లోమీడియా లేనిపోని ఆరోపణలతో బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయన్నారు. ఎన్నికల వేళ అధికారం కోసం అడ్డదారులు తొక్కే టీడీపీ కూటమి నేతలను నమ్మవద్దన్నారు. మనమంతా మంచిగా, ఆత్మగౌరవంతో బతకాలంటే మళ్లీ వైఎస్సార్ సీపీని గెలిపించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ నెల 13వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే, ఎంపీ ఓట్లు రెండూ ఫ్యాన్ గుర్తుకే వేసి, ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా బెల్లాన చంద్రశేఖర్‌లను మరోసారి గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎస్వీ మురళీకృష్ణారావు, జేసీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ ఎస్.శ్రీకాంత్, తెలగ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ప్రసాదరావు, మున్సిపల్ కౌన్సిలర్ పి.అమ్మన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాన్ ప్రభంజనం ఖాయం



ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి తలే రాజేష్ నుదుటన తిలకం దిద్ది ఆశీర్వదిస్తున్న మహిళలు

- ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్ సీపీ రాజాం ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తలే రాజేష్

రాజాం: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ ప్రభంజనం ఖాయమని, మళ్లీ వైఎస్సార్ సీపీదే అధికారమని పార్టీ రాజాం ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తలే రాజేష్ జోష్యం చెప్పారు. స్థానిక పట్టణంలోని తెలగ, రజక వీధులతో పాటు పలు గ్రామాల్లో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆయనకు గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికీ వెళ్లిన ఆయన ఈ ఐదేళ్లలో ప్రభుత్వం ప్రజలకు చేసిన మంచిని వివరించారు. సచివాలయ, వలంటీర్ వ్యవస్థల ద్వారా ప్రజలకు సుపరిపాలన అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనన్నారు. అన్నివర్గాలకు మేలు జరిగేలా సంక్షేమ పథకాలు అందించిన తీరు దేశానికే ఆదర్శమన్నారు. ప్రభుత్వ పథకాలతో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగయ్యాయన్నారు. ఎన్నికల వేళ చంద్రబాబు ప్రకటించిన హామీలను ఎవరూ నమ్మడం లేదన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలోని 99 శాతానికి పైగా హామీలు నెరవేర్చిన జగనన్ననే జనం నమ్ముతున్నారన్నారు. ఈ నెల 13వ తేదీన జరిగే ఎన్నికల్లో మళ్లీ ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి, ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా బెల్లాన చంద్రశేఖర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించి, జగనన్నకు కానుకగా ఇవ్వాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో పార్టీ రాజాం పట్టణ అధ్యక్షులు పాలవలస శ్రీనివాసరావు, జేసీఎస్ కన్వీనర్ పాలవలస గోపి, మంతపూడి వెంకట్, డి. నాగేశ్వరరావు, తోట తిరుమలరావు, కెల్ల సత్యం, యందవ చిన్న, విష్ణు పాత్రుని శంకర్, ఆయా ప్రాంతాలకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

మొక్కల పెంపకంతోనే పర్యావరణ పరిరక్షణ

వంగర: మొక్కల పెంపకంతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమని వివేక్ మాస్టర్ మైండ్స్ స్కూల్ ప్రిన్సిపాల్ బెవర ఈశ్వరరావు అన్నారు. పాఠశాల ఆవరణలో మంగళవారం మొక్కలు నాటిన ఆయన.. ఏటా వేసవిలో ఉష్ణోగ్రతలు పెరగడానికి కారణం అడవుల శాతం తగ్గిపోవడమేనన్నారు. ప్రతిఒక్కరూ తమవంతు బాధ్యతగా మొక్కలు నాటి, సంరక్షించాలని కోరారు.

ఫ్యాన్ గుర్తుకే ఓటేయండి



రాజాం పట్టణంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తలే రాజేష్ సతీమణి డాక్టర్ మాధవీలత

ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ వైఎస్సార్ సీపీ నేతలు ప్రచారంలో జోరు పెంచారు. మంగళవారం జరిగిన ప్రచారంలో ఇంటింటికీ వెళ్లిన నాయకులు ఈ ఐదేళ్లలో ప్రజలకు ప్రభుత్వం చేసిన మేలును వివరించారు. ఈ నెల 13వ తేదీన జరిగే ఎన్నికల్లో అందరూ ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి, సీఎం జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. గ్రామ గ్రామాన ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న పార్టీ శ్రేణులకు ప్రజల నుంచి ఆదరాభిమానాలు లభిస్తుండడం విశేషం.

– సాక్షి నెట్‌వర్క్.



రేగిడి: గోపెంపేటలో ఉపాధి పనుల వద్ద ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని కోరుతున్న పార్టీ మండల అధ్యక్షుడు జగన్‌మోహనరావు



రేగిడి: ఖండ్యాం గ్రామంలో వైఎస్సార్ సీపీ నేతల ఎన్నికల ప్రచారం



రాజాంలోని అమ్మవారి కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు



వంగర: కోనంగిపాడులో ఎన్నికల ప్రచారం చేస్తున్న సర్పంచ్ తాతబాబు, ఎంపీటీసీ గోవిందమ్మ



వంగరలో వైఎస్సార్ సీపీ మహిళా కార్యకర్తల ప్రచారం



రాజాం సిటీ: పెనుబాకలో ఎన్నికల ప్రచారంలో ఫ్యాన్ గుర్తుకు ఓటేయడాన్ని వివరిస్తున్న జెడ్పీటీసీ నర్సింహులు తదితరులు



రాజాం సిటీ: లక్ష్మీపురంలో వైఎస్సార్ సీపీ శ్రేణుల ఎన్నికల ప్రచారం



బాడంగి: పి.వి.పేటలో వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచార కరపత్రాలతో గ్రామస్తులు



బొబ్బిలిలో వర్షంలోనూ వైఎస్సార్ సీపీ మహిళా నేతల ప్రచారం



పాతబొబ్బిలి కాలనీలో ఎమ్మెల్యే శంబంగి సతీమణి చిన్నమ్మలు ఎన్నికల ప్రచారం



బాడంగి: తెంటువలసలో ఇంటింటికీ వెళ్లి, ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు